సాక్షి 24|7


విజయనగరం


సోమవారం 1-1-2018





అంకెలు కలపండి రంగులు వేయండి







పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలిలోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి




కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

సాక్షి 24|7

విజయనగరం

సోమవారం 1-1-2018

టీడీపీ పాలనలో ప్రజలకు తీరని అన్యాయం ● హామీలు మరిచిన సీఎం చంద్రబాబు 13లో▸

కోటి ఆశలతో..



కష్ట సుఖాలు పంచిన 2017వ సంవత్సరం కాలచక్రంలో కలిసిపోయింది. నూతన సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం పలికిన విద్యార్థులు చదువులో రాణించాలని, ఉద్యోగులకు మంచి జరగాలని, యువతకు ఉద్యోగ భాగ్యం దక్కాలని, పాడి పంటలతో రైతులు తులతూగాలని, వ్యాపారులకు లాభాలు రావాలని, అన్ని వర్గాల వారికి కొత్త సంవత్సరం కలిసివచ్చి జీవితాల్లో వెలుగులు నింపాలని 'సాక్షి' ఆకాంక్షిస్తోంది.

'హైరిస్క్'..!

- నాలుగువేల మంది గర్భిణుల ఆరోగ్యం ఆందోళనకరం
- 762 మందిలో రక్తహీనత

17లో▸

తమాషా చేస్తున్నారా?

- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారులపై విరుచుపడిన అధికార పార్టీ నేతలు
- బిత్తర పోయిన అధికారులు
- రెండు అంశాలపై చర్చతో ముగిసిన సమావేశం
- ప్రస్తావనకు రాని ప్రజా సమస్యలు
- 2017–18 సవరణ, 2018–19 అంచనా బడ్జెట్‌కు ఆమోదం

17లో▸








ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రిన్సిపాల్

విద్యార్థులకు గణిత నైపుణ్యాలు అవసరం

బొబ్బిలి: విద్యార్థులకు గణితంలో నైపుణ్యాలు, కొత్త విధానాలు అవసరమని వాటిని సమకూర్చినపుడే రాణించగలుగుతారని శ్వేతాచలపతి సంస్థానం ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ అన్నారు. పాఠశాలలో గణిత శాస్త్ర ప్రయోగాల ప్రదర్శనను ఆదివారం నిర్వహించారు. ప్రదర్శనలో గణిత శాస్త్రం నుంచి నేపియర్ బోన్స్ పద్ధతి, కూడిక యంత్రం, పెంటా గ్రాఫ్, త్రికోణమితి పద్ధతులు, పైథాగరస్ సిద్ధాంతం తదితర 780 ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి ఉపయోగాలను విద్యా ర్థులు వివరించారు. స్కూల్‌లోని 20 గదులలో ఈ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఈ ప్రదర్శనలను తిలకించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. గణితంలో రాణించిన వారు జీవితంలో రాణిస్తారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.















క్వారీ లారీ ఢీకొని దెబ్బతిన్న గుడి, ఇళ్లు



బోల్తా పడిన క్వారీ లారీ

పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలో బైపాస్ రోడ్డులో క్వారీ లారీ ఢీకొట్టడంతో గుడి, మూడు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. శనివారం రాత్రి పార్వతీపురం నుంచి బొబ్బిలి వెళుతున్న క్వారీ లారీ బైపాస్ రోడ్డు దగ్గరకు రాగానే మలుపు వద్ద అదుపు తప్పి ఇళ్లు, గుడి మీదకు వెళ్లడంతో వాటికి పాక్షిక నష్టం ఏర్పడింది. క్వారీ లారీ బొల్తా పడడంతో రాళ్లు కింద పడి శబ్ధం రావడంతో అందులో చిక్కుకున్న డ్రైవర్, క్లీనర్‌లను బయటకు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపుచేశారు. లారీ డ్రైవర్, క్లీనర్లను అరెస్టు చేశారు.

గంజాయి రవాణా నియంత్రణకు చర్యలు

సాలూరురూరల్ (పాచిపెంట):

గంజాయి రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ శంబుప్రకాష్ అన్నారు. పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్ పోస్టులో ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నం జిల్లాలో 9 మండలాల్లో సుమారు 10 వేల ఎకరాల్లో గంజాయి సాగవుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఇప్పటికి మూడు నెలలు నుంచి సుమారు 3 వేల ఎకరాల్లో సుమారు రూ.1.60కోట్లు విలువ చేసే గంజాయి తోటలను పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ సిబ్బంది ధ్వంసం చేసినట్లు వివరించారు. విశాఖపట్నం జిల్లా శివలింగాపురంలో నూతన చెక్‌పోస్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని కొరాపుట్ నుంచి పి.కోనవలస చెక్‌పోస్టు మీదుగా గంజాయి ఆంధ్రాలోకి అధికంగా వస్తున్నట్లు తమకు పక్కా సమాచారం అందుతుందన్నారు. కోనవలస చెక్‌పోస్టు వద్ద 24 గంటలు తనిఖీలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం పక్కా భవనాలు నిర్మాణాలు చేపట్టి, ఒక సీఐ, ఇద్దరు ఎస్‌లు, 10 మంది ప్రత్యేక సిబ్బంది, మొబైల్ ఫోన్, వాకిటాకి, గేటు, ప్రత్యేక వాహనాలు, కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు. జిల్లాలో సరిపడా ఎక్సైజ్ సీఐ, ఎస్ ఉన్నా, సిబ్బంది కొరత ఉందన్నారు. రానున్న ఏడాదిలో పూర్తిస్థాయిలో సిబ్బంది భర్తీ జరగనుందని తెలిపారు. ఈ ఏడాది అధిక మొత్తంలో 1050 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు విజయనగరంలో పట్టుకున్నారని తెలిపారు. జిల్లాలో 34 గంజాయి కేసులు నమోదైనట్లు వివరించారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ భీమ్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్‌ఐ జి.దాసు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న శంబుప్రకాష్

పాత నేరస్తుల అరెస్టు

విజయనగరం టౌన్: ఇటీవల కాలంలో నెల్లిమర్ల, గుర్ల, గంట్యాడ, డెంకాడ ప్రాంతా ల్లో వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు పాత నేరస్తులను నెల్లిమర్ల ఎస్‌ఐ, సీసీఎస్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. శ్రీ కాకుళం జిల్లా లావేరు మండలం రెల్లి అదపాకకు చెందిన కుప్పిల వెంకటరమణ, సవలాపురపు నాగరాజులను అరెస్టు చేసిన తర్వాత స్థానిక వన్‌టౌన్ స్టేషన్‌లో సీసీఎస్ డీఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిపై ఆరుకేసులు ఉన్నాయని, 12తులాల బంగారం, అరకిలో వెండి, రూ.5వేల నగదు దొంగిలించారని, మొత్తం రూ.3లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులను పట్టుకున్ని సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

రైల్వే గేటును ఢీకొన్న ఆర్టీసీ బస్సు



గేటును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

పార్వతీపురంటౌన్:

ఆదివారం పాలకొండ నుంచి పార్వతీపురం వస్తున్న ఆర్టీసీ బస్సు స్థానిక కొత్తవలస వద్ద గల రైల్వే గేట్‌ను ఢీ కొట్టడంతో గేటు ముక్కలైంది. విశాఖపట్నం నుంచి రాయగడ వెళ్లే విజయవాడ పాసింజర్ వస్తున్న సమయంలో రైల్వే గేటు సిబ్బంది గేట్లు వేయడంతో అటుగా వస్తున్న బస్సు డ్రైవర్ గేటును దాటి వేద్దామన్న ఆలోచనతో బస్సును తొందరగా నడపడం వల్ల రైల్వే గేట్‌ను ఢీ కొనడంతో గేటు విరిగిపోయింది. దీని కారణంగా సుమారు ఒక గంట సమయం అటు పాలకొండ రోడ్డు వైపు వెళ్లే వాహనాలు ఇటు పార్వతీపురం పట్టణం వచ్చే వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పెరిగి పోవడంతో పోలీసులు వచ్చి అంతరాయం లేకుండా చూశారు.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంస్థల ఫోన్ నంబర్లు

1)	సహజ సాంస్కృతిక సంస్థ	–	9440343479
2)	శ్రీమయూరి నృత్యాలయ	–	8142106671
3)	భగవతీ నృత్యకళామందిర్	–	8106515599
4)	ఘంటసాల స్మారక కళాపీఠం	–	9908410884
5)	నర్తనశాల	–	9912880099
6)	వికాస తరంగిణి	–	9347522850
7)	పైడితల్లి అమ్మవారి దేవస్థానం	–	9491000710
8)	జ్ఞానసరస్వతీ ఆలయం	–	235896
9)	దేవాదాయశాఖ జిల్లా ఎసీ కార్యాలయం	–	222590
10)	టిటీడీ దేవస్థానం	–	222769
11)	కన్యకపరమేశ్వరీ దేవస్థానం	–	226080
12)	రామనారాయణం	–	9347017145
13)	గురుకృప యోగా శిక్షణాలయం	–	9248413970
14)	బ్రహ్మకుమారీస్	–	7680928786
15)	సాగి శివ సీతారామరాజు స్మారక కళాపీఠం	–	9440836911
16)	శ్రీ గోపినాథం సాంస్కృతిక సేవాసంస్థ	–	9963327120
17)	కౌముదీ పరిషత్	–	9441749462
18)	తెలుగుభాషాపరిరక్షణ సమితి	–	9490462262
19)	సాయి ఫౌండేషన్	–	233466
20)	గురజాడ సాంస్కృతిక సమాఖ్య	–	9848145230
21)	గేట్ చారిటబుల్ ట్రస్ట్	–	9966288858
22)	ఆదిభట్ల ఆరాధన సంఘం	–	226826
23)	విజయభావన సాహితీసమాఖ్య	–	9440435262
24)	సాహితీ స్రవంతి	–	9441176882
25)	ఎ.పి థియేటర్స్ అసోసియేషన్	–	9848293293
26)	అంట్యాకుల పైడిరాజు స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్	–	7306762835
27)	మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల	–	9440169699
28)	మహారాజ సంస్కృత కళాశాల	–	8790607303
29)	అమృత శ్రీవర్షిణి స్కూల్ ఆఫ్ డ్యాన్స్	–	9849812456
30)	రవికుమార్ నాట్యాలయ	–	9440461990
31)	వైష్ణవీ కళాక్షేత్రం	–	9618321537
32)	నిత్యదైవనామ స్మరణ సేవ సమితి	–	7799482964

నేటి కార్యక్రమాలు

● ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పాలరాజు గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తారు. వివిధ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరిస్తారు. కుటుంబ కలహాలను వెంటవెంటనే పరిష్కరిస్తారు. కౌన్సెలింగ్ ఇస్తారు. ● పట్టణంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివునికి అభిషేకాలు జరుపుతారు. ● కలెక్టరేట్‌లో డయల్‌యువర్ కార్యక్రమం నిర్వహిస్తారు. దూర ప్రాంతాలకు చెందిన వారు ఫోన్‌లో తమ సమస్యలను జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చు. భూసమస్యలు, గ్రామ సమస్యలను తెలియజేసుకోవచ్చు.

● **నేడు రామనారాయణంలో ప్రత్యేక పూజలు**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం నాగవర్దన్ కుమార్ తెలిపారు. శివునికి అభిషేకాలు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ● మండలంలోని దుప్పాడ గంగానగర్‌లో ఉన్న శ్రీక్షేత్రంలో శివునికి పంచామృతాభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ తెలిపారు. భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. వేకవజామునుంచే పూజలు ఆరంభమవుతాయన్నారు.

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి. - నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.9°	15.0°

నేడు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం చలిగా, మధ్యాహ్నం అనుకూలంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 29డి. కనిష్టం: 16డి.

రేపు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం హాయిగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 30డి. కనిష్టం: 17డి.

బుధవారం: బలమైనగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం తాజాగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 30డి. కనిష్టం:17డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 98	రూ. 166	రూ. 176

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	360–00
విజయనగరం	364–00
శ్రీకాకుళం	364–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24కి. 10గ్రా)	30,320
బంగారం (22కి. 10గ్రా)	28,200
వెండి కిలో	39,500

మీకోసం

సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలి

● యూటీఎఫ్ మహిళా విభాగం

విజయనగరం అర్బన్: జిల్లాలో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ మహిళా విభాగం పిలుపునిచ్చింది. ఈ మేరకు స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో నిర్ణయించారు. తొలుత ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రతిరోజు సభలు నిర్వహించాలని కోరారు. యూటీఫ్ జిల్లా కమిటీ సహాధ్యక్షురాలు జి.నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వాగ్దేవి, డి.రాము, జిల్లా గౌరవాధ్యక్షుడు శివవర్మ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, కె.శేషగిరి, కోశాధికారి రమేష్ పట్నాయక్, జిల్లా కార్యదర్శి జి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.


బుల్లితెర

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.30	జనపథం
ఉ.11.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

దుప్పట్ల పంపిణీ

విజయనగరం టౌన్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పట్టణానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నిరుపేదలకు ఆదివారం దుప్పట్లు, పాత దుస్తులు పంపిణీ చేశారు. 'మన ఊరు విజయనగరం' సంస్థ ఆధ్వర్యంలో సుమారు 200 దుప్పట్లను సంస్థ అధ్యక్షుడు దూసి రాజేశ్వరరావు నేతృత్వంలో కోట జంక్షన్, అమ్మవారి కోవెల, గంటస్తంభం, ఎన్‌సీఎస్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు పంపిణీ చేశారు. అదేవిధంగా రామకృష్ణ నగర్‌లోని నిరుపేదలకు ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'మరింత మందికి ఆశ్రయం కల్పించాలి'

విజయనగరం టౌన్: ప్రమసమాజం మరింతమంది వృద్ధులకు ఆశ్రయం కల్పించాలని విశాఖకు చెందిన ప్రముఖ ధార్మికవేత్త ముగడ ప్రసాదరావు అన్నారు. ఆదివారం స్థానిక పూల్‌భాగ్‌లోని ప్రేమసమాజంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ సమాజంలో నూతనంగా నిర్మించనున్న ప్రత్యేక భవనానికి రెండు లక్షల రూపాయల విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వయోజనులకు సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రేమసమాజం అధ్యక్షుడు డాక్టర్ బీఎస్సీర్ మూర్తి మాట్లాడుతూ, దాతల సహకారంతో ప్రేమసమాజాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ప్రేమసమాజం కార్యదర్శి పెద్దింటి అప్పారావు ,సిబ్బంది పలువురు వయోజనులు పాల్గొన్నారు.



ప్రేమసమాజం అధ్యక్షుడు డాక్టర్ బీఎస్సార్ మూర్తికి చెక్ అందజేస్తున్న ముగడ

యాదవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ నేడు

విజయనగరం మున్సిపాలిటీ: యాదవ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించనున్నట్లు సంఘ ప్రతినిధులు సన్యాసి రావు, చిన్నారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కొత్తపేట వద్ద గల రాధాకృష్ణ కల్యాణ మండపంలో జరగనునక్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ,యాదవ సంఘ నాయకులు ముచ్చు రామలింగస్వామి,మన్యాల కృష్ణ, తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులంతా పాల్గొనాలని కోరారు.

















Happy New Year 2018

January						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

February						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

March						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

July						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

August						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

September						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29
30						

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు







April

Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

May

Su	Mo	Tu	We	Th	Fr	Sa
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

June

Su	Mo	Tu	We	Th	Fr	Sa
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

October

Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

November

Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

December

Su	Mo	Tu	We	Th	Fr	Sa
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29
30	31					













Praja Sankalpa Yaatra

నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘమిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..




అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

సెయిలింగ్ పోటీల్లో భారత్ విజయకేతనం

- ముగిసిన అంతర్జాతీయ పోటీలు



సెయిలింగ్ పోటీల్లో పోటీలను పర్యవేక్షిస్తున్న పోర్టు ఉద్యోగులు

ముత్తుకూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నంపోర్టులో నాలుగు రోజులుగా నిర్వహించిన 9వ ఎడిషన్ ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ కాంపిటీషన్ ఆఫ్ ఇండియా' పోటీలు ఆదివారం ముగిశాయి. చివరిరోజున జరిగిన ఫైనల్స్‌లో వివిధ దేశాల వేగాన్ని అధిగమించి భారతదేశం విజయ బావుటా ఎగురవేసింది. లేజర్–47 విభాగంలో భారత్‌కు చెందిన హర్షిత్ తోమర్ ప్రథమ, సమ్‌సురావు ద్వితీయ, టీ చిత్రష్ తృతీయ స్థానాలు కైవసం చేసుకొన్నారు. లేజర్ రేడియల్ విభాగంలో భారత్‌కు చెందిన విష్ణుశరవణన్ ప్రథమ, కెనెడాకు చెందిన ట్యాయ్ స్టెఫెనెక్ ద్వితీయ, భారత్‌కు చెందిన గోవింద బైరాగి తృతీయ స్థానాలు సాధించారు. లేజర్–420 విభాగంలో భారత్‌కు చెందిన అన్వన్యబేహాన్ ప్రథమ, భరత్ ద్వితీయ, పునీత్‌కుమార్ సాహు తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ విభాగంలో ఇండోనేషియాకు చెందిన రామ్‌దాన్ టిటో ప్రథమ, స్వీడన్‌కు చెందిన అలెగ్జాండర్ బేదిన్ ద్వితీయ, భారత్‌కి చెందిన ఈ దుర్గాప్రసాద్ తృతీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ గ్రీన్ విభాగంలో భారత్‌కు చెందిన బేతమల్ల సచిన్ ప్రథమ, పీ విశ్వనాథ్ ద్వితీయ, ఆర్యన్ ఆనంద్ తృతీయ స్థానాలు సాధించారు. కృష్ణపట్నంపోర్టు పోర్టు సౌత్ బెర్తుల వద్ద జరిగిన ఈ పోటీల్లో 11 దేశాలకు చెందిన 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ముంబైలో సంఘీభావ దీక్ష

ముంబై: ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారులను ఎస్‌టీ జాబితాలో చేర్చాలని జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా ముంబైలో సంఘీభావ దీక్ష నిర్వహించారు. ఈ సంఘీభావ దీక్షకు ఠాణే జిల్లా శివసేన సౌత్ సెల్ కార్యదర్శుల్లైన తెలుగు సేవా సంస్థ చైర్మెన్ నాయని జగదీశ్వరరావు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందేనంటూ ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే ముంబైలో తమదైన పద్ధతిలో ఆందోళన చేపడతామన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మత్స్యకారులు ముంబై మసీదు బందరులోని ఇండియన్ సీమెన్ హాస్టల్ బయట అనేక మంది ఆదివారం ఉదయం సంఘీభావ దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ఆయన హాజరై మద్దతు పలికారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికకు ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన అనంతరం మర్చిపోయారని మత్స్యకారులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మత్స్యకారుల ఐక్యత వర్ధిల్లాలంటూ, తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ నినదించారు. తమను ఎస్టీ జాబితాలో చేర్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. 1972లోనే శ్రీ వెంకటేశ్వర సేవా సంస్థను ఏర్పాటు చేసుకున్న శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులు ఇండియన్ సీమెన్ హాస్టల్‌లో ఉంటున్నారు. అయితే ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నంతో పాటు శ్రీకాకుళంలో జరుగుతున్న ఆందోళనలో ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయినా తమ వంతు మద్దతుగా సంఘీభావ దీక్ష చేపట్టినట్టు అరజాల రామారావు, దుమ్ము నీలాద్రి, గరికిన రమణ, మైలపల్లి లక్ష్మణరావు, వారాది శ్రీనివాసరావు, మైలపల్లి శ్రీను, మైలపల్లి సందయ్య, పి రమణ, ఎస్.రాంబాబు, మైలపలి ధనరాజు తదితరులు తెలిపారు.

'పెంటకోట'కు జాతీయ పురస్కారం

విజయనగరం టౌన్: జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో పట్టణానికి చెందిన పెంటకోట లక్ష్మీనరసింహానికి రెయ్యి వీరాస్వామి సాహిత్య పురస్కారం లభించింది. ఈ మేరకు విశాఖ జిల్లా భీమునిపట్నం ఎన్‌జీఓ హోమ్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పురస్కారం అందుకున్నారు. పెంటకోటకు పురస్కారం లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు కవులు, రచయితలు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

బాలకృష్ణకు ఉత్తమ కవితా పురస్కారం..

పట్టణానికి చెందిన వర్ధమాన కవి రత్నాల బాలకృష్ణకు జాతీయ ఉత్తమ కవితా పురస్కారం లభించింది. 'యుద్ధమంటే' అనే కవితకు పురస్కారం లభించినట్లు ఆయన తెలిపారు.

మది పులకరించే..

- 44 ఏళ్ల తర్వాత కలుసుకున్న సాలూరు జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థులు
- విద్యార్థులుగా విడిపోయారు.. తాతలుగా కలిశారు..
- పేద స్నేహితులను ఆదుకోవాలని నిర్ణయం



44 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు

సాలూరు: వారంతా 1973–76 మధ్య కాలంలో సాలూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పదో తరగతి, ఇంటర్ చదువుకున్నారు. మళ్లీ 44 ఏళ్ల తర్వాత ఆదివారం ఆత్మీయ కలయిక జరుపుకున్నారు. వారి మాటల్లోనే చెప్పాలంటే విద్యార్థులుగా ఉన్నప్పుడు విడిపోయారు. మళ్లీ తాతలుగా మారాక కలిశారు. ఈ అపురూప ఘట్టానికి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జర్జాపు సూరిబాబు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా చిన్నతనంలో ఆకతాయిగా, చిలిపితనంతో గడిపిన రోజులను ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ, ఆప్యాయంగా పలకరించుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్ అయినవారు, వ్యాపారులు, రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్నవారు ఇలా అన్ని వర్గాలలో స్థిరపడి, తాతలైన వారే ఎక్కువగా ఉండడంతో వారి అనుభూతికి అవధులు లేకుండా పోయాయి.



గురువులకు సత్కారం

అక్కడికక్కడే విరాళాలు..

సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న స్నేహితు లందరం జీవితాంతం కలిసి ఉండాలంటే సేవా కార్యక్రమాలను కలిసి నిర్వహించాలని కార్యక్రమ నిర్వాహకుడు సూరిబాబు కోరడంతో అక్కడికక్కడే లక్షరూపాయలకు పైగా విరాళాలను స్నేహితులు అందించారు.

మధురక్షణాలు..



నేను రిటైర్ అయి చాలా కాలమైంది. నేను చదువు చెప్పినవారంతా పెద్దవాళ్లయ్యారు. సుదీర్ఘకాలం తర్వాత నన్ను గుర్తు పెట్టుకుని, సత్కారం చేస్తుంటే మనసుకు ఎంతో గొప్పగా ఉంది. శిష్యుల అభిమానాన్ని చూడడం ఆనందంగా ఉంది.

– ఎన్.సూరిబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సత్కార గ్రహీత.

పేద స్నేహితులను ఆదుకుంటాం..



ఈ కలయిక ఇక్కడితో ఆగిపోకూడదు. మన స్నేహితుల్లో పేదవారు కూడా ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఆసరాగా నిలుద్దాం. పేదవారి వివాహాలకు కూడా సాయం అందిద్దామని నిర్ణయించుకున్నాం. పిలవగానే వచ్చిన స్నేహితులను, రాలేకపోయిన వారిని కూడా కలుపుకుని వెళతాం.

– జర్జాపు సూరిబాబు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సాలూరు

గురువులకు సత్కారం..

నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. సూరిబాబు మాస్టారు, బొర్రా మధుసూదనరావు మాస్టారు, జూనియర్ అసిస్టెంట్ బాలబోలు ధనుంజయరావును దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఇప్పుడు భూమి మీద లేని గురువులను కూడా జ్ఞప్తికి తెచ్చుకుని మరోసారి స్మరించుకున్నారు.

కల్లుగీత కార్మికులపై చిన్నచూపు తగదు



మాట్లాడుతున్న కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం

గజపతినగరం: రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులను చిన్నచూపు చూస్తోందని మూడేళ్ల నుంచి హామీలే మిగులుతున్నాయని జిల్లా సంఘం అధ్యక్షుడు కొలుసు సత్యం పేర్కొన్నారు. ఆదివారం ఆయన గజపతినగరంలోని కల్లుగీత కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించిందే తప్ప జిల్లా మండల స్థాయిలో కల్లుగీత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 200 నుంచి 400 మందికి ఆదరణ పథకంలో పనిముట్లు మంజూరు చే స్తామని హామీ ఇచ్చి గాలికొదిలేశారన్నారు. హుద్‌హుద్ తుఫాను సమయంలో కల్లుగీత కార్మికులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కల్లుగీత కార్మికులకు ఎలాంటి సాయం ఇవ్వలేదని, కనీసం ఇప్పుడైనా రుణాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని క్లీనర్ మృతి

ఆనందపురం(భీమిలి):

మండలంలోని వేములవలసలో ఆదివారం తెల వారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.



బవిరిశెట్టి సతీష్ మృత దేహం

విజయనగరం జిల్లా జొన్నాడ గ్రామం తెలగవీధికి చెందిన బవిరిశెట్టి సతీష్(45) కొంత కాలం నుంచి వేములవలసలో ఉన్న లారీ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. జొన్నాడ నుంచి వచ్చి విధులకు హాజరవుతుంటాడు.

ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి వేములవలస రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

ఈ మేరకు మృతుని భార్య కల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

ప్రభువా..వెలుగు ప్రసాదించు

- సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజన్నదొర

మెంటాడ(సాలూరు): మెంటాడలోని బైబిల్‌రాక్ అసెంబ్లీ, ఏసు ప్రభుత్వ ప్రార్థనా మందిరంలో ఆదివారం రాత్రి క్రిస్మస్ వేడుకలు పాస్టర్ గంపరాయి తిమోతిరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువా.. నీ కరుణ, చల్లని చూపులను ప్రజలపై ప్రసాదించి, లోకంలో శాంతి చేకూర్చు. నిన్ను నమ్మిన వారి ఆశలు తీర్చు అంటూ ఏసును ప్రార్థించారు. ఏసు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని అర్థం చేసుకుంటే అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజన్నదొరను సన్మానించారు. తర్వాత ఎమ్మెల్యే పేదలకు బట్టలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, సారిక ఈశ్వరరావు, గంట్రేటి నారాయణ, పాండ్రింకి సన్యాసిరావు, దంతులూరి చిన్న, పల్లికల అచ్చింనాయుడు, గండి తాగూరునాయుడు పాల్గొన్నారు.

పాటే ఊపిరిగా..

- బుర్రకథ, రేలారే రేలా ద్వారా కళాకారునిగా గుర్తింపు తెచ్చుకున్న రఘు
- 3వేలకు పైగా ప్రదర్శనలు
- చిన్నప్పటి నుంచే పాటపై పట్టు



రేలారే రేలా కార్యక్రమంలో పాటలు పాడుతున్న రఘు

గజపతినగరం: ఆ యువకుడు ఓ మారుమూల పల్లెలో పుట్టాడు. తన సరదా కోసం పాటలు పాడడం మొదలుపెట్టాడు. కానీ ఆ రోజు అనుకోలేదు ఆ పాటే తననో పెద్ద కళాకారుడ్ని చేస్తుందని, పాటే తన ప్రాణం అవుతుందని. పదకుండేళ్ల ప్రాయంలో ప్రారంభించిన పాట నేటి వరకు నిరాటంకంగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర, ఒడిశా జిల్లాల్లో ఆయన్నో సుప్రసిద్ధ బుర్రకథ కళాకారుడిగా మార్చేసింది. ఆయనే పాలవలస రఘు. ఊరు గజపతినగరం మండలంలోని పాతభగ్గాం. ఆ ఊరి రేషన్ డీలర్‌గా పని చేస్తున్నారు.

రాష్ట్రం అంతటా ప్రదర్శనలు..

ప్రస్తుతం ఆయన రేలారే రేలా పేరుతో రాష్ట్రమంతటా బుర్రకథ ప్రదర్శనలు ఇస్తున్నారు. చిన్నప్పటి నుంచే పాటతో సావాసం చేసినా చదువుని పక్కన పెట్టలేదు. ఓ వైపు పాట పాడుతూనే డిగ్రీ, బీఈడీ పూర్తి చేసి ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం విజయనగరంలో డీఎస్సీ కోచింగ్ తీసుకుంటున్నారు. ఆయన ప్రతిభను చిన్నతనంలో డొంకాడ రామ్మోహన్ (హార్మోనిస్టు) గుర్తించారు. రఘు, ఆయన అన్న ఈశ్వరరావు మెంటాడ ఎస్సీ హాస్టల్‌లో ఉన్న సమయంలో వినాయక చవితి ఉత్సవాల్లో పాటల పోటీల్లో పాల్గొన్నారు. ఆ రోజు పాడిన పాటను విన్న రామ్మోహన్ వారిలోని ప్రతిభను గుర్తించి బుర్రకథ కళాకారుడిగా తీర్చిదిద్దాడు. అప్పట్లో బాలల బుర్రకథలకు మంచి ఆదరణ ఉండేది. ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంతాల్లో ఆయన 3వేల ప్రదర్శనలు ఇచ్చారు. ఇటీవల కాలంలో తన అన్న ఈశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందిన తర్వాత రఘు రేలారే రేల ద్వారా మిత్ర బృందంతో కలిసి మళ్లీ తన గళానికి పని చెప్పాడు. ప్రస్తుతం అదే తనకు కూడు పెడుతుందని ఆయన గొప్పగా చెప్పుకుంటారు.



బుర్రకథలో హాస్యగాడి పాత్రలో రఘు

రేలారే రేలాతోనే గుర్తింపు..

రేలారే రేలా కార్యక్రమం తనకు ఎంతో గుర్తింపు తెచ్చిందని, దాని ద్వారా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ప్రదర్శనలకు అవకాశాలు వస్తున్నాయని రఘు చెబుతున్నారు. జిల్లా యువజనోత్సవాల్లో వరసగా జిల్లా స్థాయి ప్రథమ బహుమతి అందుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరయ్యారు. ఇటీవల తిరుపతి శ్రీవెంటేశ్వర యూనివర్సిటీలో గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గిరిజన సాంస్కృతిక ఫెడరేషన్‌లో, విశాఖ ఉత్సవ్‌లో రఘు బృందం ప్రదర్శన ఇచ్చింది.

చిన్నతనం నుంచే పాటపై పట్టు..



రఘుకు చిన్ననాటి నుండే పాటపై పట్టు ఉండేది. సృతి, లయకు తగ్గట్టుగా చెప్పిన వెంటనే అందుకునేవాడు. సరదాగా పాడుకున్న వాడు ఇంతటి కళాకారుడు అవుతాడని అనుకోలేదు. బుర్రకథలో రఘు హాస్యం కారణంగానే వేల కొలది ప్రదర్శనలు ఇవ్వగలిగాం. కళతో పాటు విద్యను నిర్లక్ష్యం చేయకుండా బీఈడీ పూర్తి చేశాడు.

– డొంకాడ రామ్మోహన్, హార్మోనిస్టు, బుర్రకథ గురువు.

గురువే అన్న..



నన్ను 11 ఏళ్ల వయసులోనే గురువు గుర్తించారు. నాలోని కళను గుర్తించి ఇంతటి వాడిని చేసింది ఆయనే. ఈ రోజు రాష్ట్రంలోని ఇన్ని ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చానంటే ఆయన చలవే. ఇంత తక్కువ వయసులోనే సన్మానాలు అందుకోవడాన్ని పూర్వ జన్మ సుక్రుతంగా భావిస్తున్నా.

– పాలవలస రఘు, బుర్రకథ కళాకారుడు, పాతభగ్గాం.

పిచ్చికుక్క స్వైర విహారం

- 12 మందికి గాయాలు

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. స్థానిక రావిచెట్టు వీధి, బీసీ కాలనీ ప్రాంతాల్లో సంచరిస్తూ దొరికిన వారిని దొరికినట్లు కరిచింది. కనకల రాము, ఎం.కృష్ణ, అప్పలసూరి, కె.సింహాద్రిలతో సహా 12 మంది పిచ్చికుక్క దాడిలో గాయపడ్డారు. తర్వాత ఎల్లమ్మ గుడివద్ద పశువులను కరిచింది. దాని బాధ తట్టుకోలేక స్థానికులు చివరకు దాన్ని కొట్టి చంపేశారు. బాధితులు లబోదిబోమంటూ చికిత్స నిమిత్తం విజయనగరం ఆస్పత్రికి తరలివెళ్లారు.

బార్‌లో చోరీ



వంచేసిన దుకాణం షట్టర్



సాలూరు: పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న ఎస్ఎస్‌వీ బార్ అండ్ రెస్టారెంట్‌లో శనివారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగింది. బార్ మూసేసిన తర్వాత రాత్రి 1 గంట ప్రాంతంలో చోరీ జరిగినట్లు తెలుస్తోంది. వైన్‌షాపు షట్టర్‌ను రాడ్డు సాయంతో వంచేసి, దాని ద్వారా లోపలికి చొరబడినట్లు అక్కడి పరిస్థితి చూస్తే అర్థం అవుతుంది. ఈ మేరకు బార్ నిర్వాహకులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.94 వేలు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రోజూ అమ్మకాల అనంతరం నగదును ఇంటికి తీసుకువెళ్లిపోతామని, శనివారం మాత్రం తీసుకువెళ్లని విషయాన్ని గమనించిన వారే చోరీకి పాల్పడి ఉంటారని బావిస్తున్నారు.

సీఎం ఫొటో లేకుండా ఫ్లెక్సీల ఏర్పాటా..?



టీడీపీ అధ్యక్షుడు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

గుర్ల(చీపురుపల్లి): గుర్ల మండలానికి చెందిన టీడీపీ నేతలు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విచిత్రం ఏంటంటే ఆ ఫ్లెక్సీల్లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబునాయుడు ఫొటో లేదు. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రులు, స్థానిక చిన్నా, చితకా నేతల ఫొటోలు కూడా ఉన్నాయి. దీంతో టీడీపీ నాయకులే అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. మరి కొందరేమో ఒక అడుగు ముందుకేసి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు విఫలం అయ్యారా..? లేక ముఖ్యమంత్రిగా విఫలం అయ్యారా..? లేక కార్యకర్తల సంక్షేమాన్ని పట్టించుకోకుండా, తన సంక్షేమం కోసమే పని చేస్తున్నారని కార్యకర్తలు అనుకుంటున్నారా..? అన్న సందేహాలను వెలిబుచ్చుతున్నారు. ఈ మేరకే ఆయన ఫొటోలను ఫ్లెక్సీల నుంచి తొలగించి ఉండొచ్చని పేర్కొంటున్నారు. మండలం మొత్తం మీద ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీనిపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై టీడీపీ నేతలను వివరణ అడగ్గా ముద్రణ సమయంలో జరిగిన పొరపాటే కారణమని పేర్కొన్నారు.

నేను ఎస్టీని కాదనలేరు



లేఖను చూపుతున్న భంజ్‌దేవ్

సాలూరు: తాను ఎస్టీ కాదని ఎవరూ అనలేరని మాజీ ఎమ్మెల్యే ఆర్‌పీ భంజ్‌దేవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇది పాత వ్యవహారమని, తన కులం గురించి డీఎల్‌ఎస్సీ చైర్మన్ కలెక్టర్ వివేక్‌యాదవ్, నాటి పార్వతీపురం సబ్ కలెక్టర్ విచారించి క్లీన్‌చిట్ ఇచ్చిన సర్టిఫికెట్‌ను ఆయన చూపించారు. కానీ పట్టణానికి చెందిన రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశ్‌రావు తాను ఎస్టీ కాదని పేర్కొంటూ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేశారని, దానికి ఉన్నతాధికారి కూడా సరైన సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. తాను ఎస్టీ అన్న విషయాన్ని డీఎల్‌ఎస్సీ కమిటీ సరిగ్గానే విచారించి తేల్చిచెప్పినట్లు పేర్కొన్నారని తెలిపారు.

మానవత్వం మంటగలిసిన వేళ

- గరివిడిలో వైఎస్సార్ సీపీ పక్షాన ఉన్న కుటుంబాలు తాగునీరు దొరకని వైనం
- స్థానిక టీడీపీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు
- 5 ఇళ్ల వారు 20 కుటుంబాలను అవస్థలు పాల్జేస్తున్న వైనం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఎమ్మెల్యే

గరివిడి(చీపురుపల్లి): ప్రభుత్వాలు నిరంతరం మారుతుంటాయి. అధికారం ఎన్నడూ శాశ్వతం కాదు. ఒకప్పుడు ఒకరిపై ఒకరు నాయకులు విమర్శించుకున్నా అవి హుందాగా ఉండేవి. ఒకరిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందేవారు. కానీ నేటి తరంలో రాజకీయాలు కలుషితం అయిపోయాయి. అవి ఎక్కడికి వెళ్లిపోయాయంటే ప్రతిపక్షంలో ఉన్న వారికి తాగునీరు కూడా ఇవ్వనంతగా. అధికారులపై కూడా వారికి నీరిస్తే ఊరుకోమని హెచ్చరించేంతగా రాజకీయాలు కుళ్లిపోయాయి. దానికి ఒక చక్కని ఉదాహరణ గరివిడి మండలం కుమరాం గ్రామంలోని ఏడో వార్డులోని సంగం రెడ్డి వారి వీధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సంగం రెడ్డి వారి వీధిలో ఏడాదిన్నర క్రితం ప్రభుత్వం సిమెంట్‌తో కుళాయి నిర్మించింది. కానీ ఆ కుళాయి టీడీపీ నేతకు చెందిన స్థలంలో ఉంది. అయితే అక్కడ టీడీపీకి చెందిన 5 కుటుంబాలు, వైఎస్సార్ సీపీకి చెందిన 20 కుటుంబాలు నివశిస్తున్నాయి. కానీ ఇక్కడ సిద్ధాంతం ఏంటంటే ముందుగా టీడీపీ వారు నీరు పట్టుకుంటారు. మిగిలిన నీటిని వైఎస్సార్ సీపీ వారు పట్టుకోవాలి. తక్కువ మంది ఉన్న వారు ఎక్కువ మందిని శాసిస్తూ నీరు అందకుండా చేస్తున్నారు. ఒక చెక్కదిమ్మను కుళాయికి అడ్డుపెట్టి నీరు రానివ్వడం లేదు. ఇలా చేస్తే వారు టీడీపీలో చేరుతారని పన్నాగాలు పన్నుతున్నారని వైఎస్సార్ సీపీకి చెందిన వారు చెబుతున్నారు. 5 నెలల నుంచి ఇలాగే జరుగుతుంది. విషయాన్ని ఆర్‌డబ్ల్యూసీ అధికారులకు చెప్పినా పెద్దగా ఫలితం లేదని వారు పేర్కొంటున్నారు. చివరకు ఎమ్మెల్యే మృణాళిని ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేసినా ఆమె కూడా కన్నెత్తి చూడలేదు. నేతల ఒత్తిళ్ల మేరకే ఆమె కూడా స్పందించడం లేదని అక్కడి వైఎస్సార్ సీపీ వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



సంగం రెడ్డి వీధిలో కర్రతో మూసేసిన కుళాయి

బెదిరిస్తున్నారు..



5 నెలలుగా తాగునీటి కోసం కుళాయి దగ్గరకు వెళితే పట్టుకోనివ్వడం లేదు. దీంతో మిగిలిన వీధుల వద్దకు వెళ్లి పట్టుకుంటున్నాం. కుళాయి నీరు ఉన్నప్పటికీ చేతి పంపు వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుని తాగుతున్నాం. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలి. **– మీసాల వెంకటరమణ, కుమరాం.**

ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది జేఏసీ ఏర్పాటు



సమావేశంలో పాల్గొన్న ఉపాధి సిబ్బంది

విజయనగరం రూరల్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న వివిధ స్థాయిల సిబ్బంది జేఏసీగా ఏర్పడ్డారు. విజయనగరం మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓలు, ఈసీ/జేఈలు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొని జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ అధ్యక్షుడిగా చీపురుపల్లి ఏపీఓ చప్ప రామారావు, కార్యదర్శిగా తుంబిల్లి సతీష్‌కుమార్ (టీఏ, డ్వామా, విజయనగరం), కోశాధికారిగా మద్దిల వెంకట రమణారావు (సీఓ, మెరకముడిదాం), ఉపాధ్యక్షుడిగా రెడ్డి శాంతారావు (జేఈ, బొండపల్లి), సంయుక్త కార్యదర్శిగా దొడ్ల శ్రీనివాసరావు (టీఏ, కొమరాడ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం

● డిపో మేనేజర్ వేణుగోపాల్

విజయనగరంఅర్బన్: విజయనగరం డిపో పరిధిలోని వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను నూతనంగా ప్రారంభిస్తున్నామని డిపో మేనేజర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గజపతినగరం నుంచి మెంటాడ మీదుగా గుర్ల, వనజ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా గజపతినగరం నుంచి మెంటాడ మండలంలోని కూనేరు గ్రామానికి వయా కొంపంగి, బడేవలస, జక్కువ గ్రామాలకు మరో సర్వీస్ నడపనున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు బస్సులను వినియోగించుకోవాలని కోరారు.

ముచ్చటగా మూడేళ్లు..

- ఆదాయమే పరమావధిగా మార్చి వరకు గడువు పెంపు
- బీపీఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం కొనసాగింపు ఉత్తర్వులు
- ఒక్క విజయనగరం మున్సిపాలిటీలో రూ. 10.85 కోట్ల ఆదాయం
- 1070 దరఖాస్తులకు పరిష్కారమైనవి 957 మాత్రమే



పట్టణంలోని గృహ సముదాయం

విజయనగరం మున్సిపాలిటీ:

చంద్రబాబు సర్కారు ఆదాయమే పరమావధిగా వ్యవహరిస్తోంది. అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు ప్రారంభించిన బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) అమల్లో ఇదే విషయం తేటతెల్లమవుతోంది. టీడీపీ అధికారిక బాధ్యతలు చేపట్టి అనంతరం 2015లో తొలిసారిగా ఆన్‌లైన్ విధానంలో అమలు చేసిన ఈ స్కీమ్ మూడేళ్లు గడుస్తున్నా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం గమనార్హం. వాస్తవానికి ఈ స్కీమ్ ద్వారా దరఖాస్తులు వస్తుండడంతో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభించనుండడంతో ప్రతి మూడు నెలలకు గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేస్తుండటం గమనార్హం. ఒక్క విజయనగరం మున్సిపాలిటీలో 957 దరఖాస్తులు పరిష్కరించటం ద్వారా రూ. 10.85కోట్ల ఆదాయం లభించటమే ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది.

మూడేళ్లుగా కాలక్షేపం..

దరఖాస్తుదారుల నిర్లక్ష్య వైఖరో.. అధికారుల పర్యవేక్షణ లోపమో కానీ అక్రమ భవనాల క్రమబద్ధీకరణకు ప్రారంభించిన బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) కింద వచ్చిన దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. 2015 మే నెల నుంచి విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి ముందుస్తు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు యజమానుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. అయితే స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించడంలో మాత్రం ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడం విశేషం. భవనాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుతో పాటు రూ. 10 వేలు చొప్పున చెల్లిస్తున్నారు. అయితే అధికారుల నుంచి సమాచారం అందడం లేదని భయన యజమానులు... దరఖాస్తుదారులే సహకరించడం లేదని అధికారులు చెబుతున్నారు.

పెండింగ్‌లో 113

విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో బీపీఎస్ స్కీం కింద 1070 దరఖాస్తులు స్వీకరించగా రుసుం కింద రూ. కోటికి పైగా ఆదాయం లభించింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 2015 మే నెలలో ప్రారంభించగా.... 2016 మార్చి వరకు కొనసాగించారు. అనంతరం స్వీకరించిన దరఖాస్తులను మూడు నెలల్లో పరిష్కరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు గడువు పెంచుకుంటూ పోతున్నారే తప్ప దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇదే విషయమై మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి హరిదాసు వద్ద సాక్షి ప్రస్తావించగా.... బీపీఎస్ దరఖాస్తుల పరిష్కారం గడువు మార్చి నెలాఖరు వరకు పొడిగించడం జరిగిందన్నారు. అన్ని పత్రాలు సమర్పించిన వారి దరఖాస్తులే క్రమబద్ధీకరిస్తామని చెప్పారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

విజయనగరం టౌన్: అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు వస్తుందని ఎస్పీ జి. పాలరాజు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన డీటీసీ ఎస్సై బగ్గాం సాంబశివరావు, సీసీఎస్ ఎస్సై బొత్స పైడయ్య, డీపీఓ హోంగార్డ్ కోరాడ అప్పారావులను ఆదివారం స్థానిక కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన వారి శేష జీవితం ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అట్టాడ వెంకటరమణ, సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెదమేరంగిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ



జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగిలో కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుష్పశ్రీవాణి మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నటికీ మరువలేమన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మూడడ్ల గౌరీశంకరరావు, నాయకులు లోలుగు నారాయణరావు, మరడాన కిశోర్, టొంప లక్ష్మణయాదవ్, నరాల గౌరునాయుడు, బోను శివన్నాయుడు, సువ్వాన సింహాచలం నాయుడు, పెంట త్రినాథనాయుడు, మరడాన ధనుంజయనాయుడు, రాయగడ శేఖర్, జి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పితే పోరాటమే..

- సీఐటీయూ ఉపాధ్యక్షుడు రమణ



రైల్వేస్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు

విజయనగరం టౌన్: రైల్వే కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో మాట తప్పితే పోరాటం తప్పదని సీఐటీయూ ఉపాధ్యక్షుడు రమణ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. నిరసన శిబిరాన్ని సందర్శించిన రమణ మాట్లాడుతూ, కార్మికులకు జనవరి ఒకటో తేదీ నుంచి చట్టపరమైన హక్కులు కల్పిస్తూ పనుల్లోకి తీసుకుంటామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారన్నారు. సబ్ కాంట్రాక్టర్, సూపర్‌వైజర్ ప్రవర్తన వల్లే సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు బాబ్జీ, ఈశ్వరరావు, గౌరీ, కార్మికులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో ప్రజలకు తీరని అన్యాయం

- హామీలు మరిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- రైతులు, యువత పట్ల నిర్లక్ష్యం తగదు
- వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, చిత్రంలో బెల్లాన, పరీక్షిత్‌రాజు

విజయగనరం మున్సిపాలిటీ:

నాలుగేళ్ల టీడీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆరోపించారు. ఆదివారం స్థానిక సత్య కార్యాలయంలో పార్టీ విజయనగరం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజ్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక జాబితాను మంత్రి సుజయ్ ఇప్పటికీ అధికారులకు అందజేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులతో పాటు ఆ పార్టీ ప్రజా ప్రతినిధులందరూ ప్రజా సమస్యలను గాలికొదిలేశారన్నారు. 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. అలాగే గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తాము పండించిన ఉత్పత్తులను దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని చెప్పారు. ప్రభుత్వ అధ్వాన పాలనపై రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి సభల్లో ప్రజాప్రతినిధులను నిలదీయాలన్నారు.

హామీలు బుట్టదాఖలు..

శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు ప్రకటించిన వరాలు నేటికీ అమలు కాలేదన్నారు. వైద్య కళాశాలను జిల్లాకు రాకుండా కేంద్ర మంత్రి అశోక్ అడ్డుకున్నారని ఆరోపించారు. అలాగే గిరిజన యూనివర్సిటీ , రైల్వేజోన్, ప్రత్యేక హోదాల ఊసే మరచిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప టీడీపీ నాయకులు హయాంలో జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు. తోటపల్లి, తారకరామతీర్థసాగర్ పనులు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణలు తోటపల్లి ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తొంభైశాతం పూర్తి చేయగా, మిగిలిన పది శాతం పనులు చేపట్టిన టీడీపీ నాయకులు అంతా తామే చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

తోటపల్లి నుంచి నీరు తెస్తామనడం హాస్యాస్పదం..

విజయగనరం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చొల్లంగి పేట నుంచి రూ. 30 కోట్లతో పైప్‌లైన్లు వేయాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అప్పట్లో ఆలోచిస్తే.. పరస్తుత మంత్రులు తోటపల్లి నుంచి పట్టణానికి తాగునీటిని తెస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూములను పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో జూట్‌తో పాటు పలు పరిశ్రమలు మూతపడి నాలుగేళ్లు కావొస్తున్నా వాటిని తెరిపించేందుకు ఎటువంటి ప్రయత్నాలు జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 115 జిల్లాలను వెనుకబడిన వాటిగా గుర్తించగా విజయనగరం జిల్లా అందులో అత్యంత వెనుకబడినదిగా ఉందన్నారు. విజయనగరం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అరుకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు ప్రజలకిచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ వెంకటరమణరాజు, జిల్లా నాయకులు పిళ్లా విజయకుమార్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, జిల్లా కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ గాడు అప్పారావు, డోల మన్మథకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

ఆరోగ్యం పట్ల శ్రద్ధ తప్పనిసరి

- ఈతకు ఈతకు మధ్య ఎడం ఉండాలి
- పశు వైద్యాధికారి శారద

విజయనగరం ఫోర్ట్: పాడి పశువుల ఆరోగ్యం పట్ల పెంపకందారులు శ్రద్ధ కనబరచాలని జొన్నవలస పశు వైద్యాధికారి ఆర్. శారద తెలిపారు. పాడి గేదెల్లో ఈతకు ఈతకు మధ్య 14 నుంచి 15 నెలల ఎడం ఉండేలా చూసుకోవాలన్నారు. ఎడం మరీ ఎక్కువైతే రైతుకు నష్టం తప్పదన్నారు. ఈనిన మూడు,నాలుగు నెలల్లో ఎద లక్షణాలు కనిపించకపోతే కృత్రిమ గర్భధారణతో చూడి కట్టించాలన్నారు. అయితే చూడి కడితే పాల ఉత్పత్తి తగ్గిపోతుందనే మూఢ నమ్మకంతో పశువుల్లో ఎద లక్షణాలు కనిపించినా రైతులు కృత్రిమ గర్భధారణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. పాల ఉత్పత్తి బాగా తగ్గిన తర్వాత చూడి కట్టించడం వల్ల ఈతకు ఈతకు మధ్య వ్యవధి బాగా పెరిగి గర్భధారణ కష్టమవుతుందన్నారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉన్నంత వరకు పాల దిగుబడి బాగానే ఉంటుందని చెప్పారు.



గేదెకు ఎద ఇంజిక్షన్ చేస్తున్న పశు వైద్యాధికారి

మూగ ఎదను గుర్తించడం ఇలా

పశువు మానము నుంచి తెల్లని తీగలు వేస్తుంటుంది. ఈ తీగలు కోడిగుడ్లను పగులుగొట్టి నపుడు వచ్చే తెల్లని సోన మాదిరి ఉంటాయి.
- గేదె తరుచు మూత్రం పోస్తుంది.
- పశువు డొక్కుపై ఉన్న వెన్నెముక భాగం చర్మం చేతి వేళ్లతో గట్టిగా పట్టుకుంటే పశువు వెన్నె భాగాన్ని కుంగ దీస్తాయి. తోకను ఒక పక్కకు ఎత్తుతుంటుంది.
- పశువు వెన్నముక నుంచి తోక మొదటి వరకు వెన్నెముక చర్మాన్ని చేతి వేళ్లతో గట్టిగా మూడు నుంచి నాలుగు సార్లు రుద్దితే తోకను మానమునకు ఒక పక్కకు ఎత్తుతుంది.
- వేసెక్టమి చేసిన దున్నపోతును నాలుగు గంటలకు ఒకసారి మందలో తిప్పడం వల్ల గేదెల్లో ఉన్న మూగ ఎదను నివారించవచ్చు.
- గేదెకు ఒకసారి కృత్రిమధారణ చేసిన తర్వాత మూగ ఎదను గుర్తించవచ్చు.
- 24 నుంచి 36 గంటల వరకు ఎద లక్షణాలు ఉంటాయి. రైతులు ఎద మధ్య దశలో మాత్రమే కృత్రిమ గర్భధారణ చేయించాలి.

పునరుత్పత్తి సామర్థ్యం పెంచడానికి సూచనలు

గేదెల్లో ఎద లక్షణాలు స్పష్టంగా కనిపన్చేకపోవడాన్నే మూగ ఎద అంటారు. అంటే గేదె ఎదకు వచ్చినప్పుడు అరవకుండా ఎద లక్షణాలు చూపిస్తాయి. ఈ లక్షణాలను గుర్తించక చాలా మంది రైతులు నష్టపోతున్నారు. ఒక ఎదను గుర్తించకపోవడం వల్ల రూ.1500 నుంచి 2000 రూపాయల వరకు నష్టం కలుగుతుంది.

మేలు జాతి పశువుల ఉత్పత్తి

కృత్రిమ గర్భధారణతో మేలు జాతి పశువులను అభివృద్ధి చేసుకోవచ్చు. ఎదకు వచ్చినప్పుడు నాటు పశువులు, గ్రేడేడ్ ముర్రా వంటి పశువులకు మేలు జాతి అంబోతుల వీర్యంతో కృత్రిమ గర్భధారణ సూదులు వేయించాలి.

కాటేసిన మృత్యువు

- బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ఇద్దరి మృతి
- గమ్యస్థానానికి కిలోమీటర్ దూరంలోనే ప్రమాదం..
- గాలిలో కలిసిన కూలి బతుకులు
- విషాదం మిగిల్చిన సంవత్సరం చివరి రోజు



వంకర శ్యామలరావు మృతదేహం



పొట్నూరు ప్రసాద్ మృతదేహం



రోదిస్తున్న ప్రసాద్ భార్య నాగమణి

గుర్ల: కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్సాహపడే ఇద్దరు యువకులను మృత్యువు కాటేసింది. గమ్యస్థానానికి కిలోమీటర్ దూరంలో విగతజీవులుగా మార్చేసింది. ఆ కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిని ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్ ఆదివారం ఢీకొనడంతో గుర్ల గ్రామానికి చెందిన వంకర శ్యామలరావు (20), కోటగండ్రేడుకు చెందిన పొట్నూరు ప్రసాద్ (29) దుర్మరణం చెందారు. గుజ్జంగివలస గ్రామ పరిసరాల్లో వంకర వీరభద్రుడుకు చెందిన ఇటుకల తయారీ కేంద్రంలో శ్యామలరావు కుటుంబ సభ్యులు పనిచేస్తున్నారు. వంట సరుకుల కొనుగోలుకు శ్యామలరావు, ఇటుకల తయారీ కేంద్రంలో పనిచేస్తున్న ప్రసాద్‌తో కలిసి విజయనగరం వెళ్లి తిరిగి గుజ్జింగివలస చేరుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వారు ఉంటున్న ప్రదేశానికి కిలోమీటర్ దూరంలో ఇద్దరిని బస్సు రూపంలో మృత్యువు కాటేసింది. పాలకొండ నుంచి వేగంగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు వీరిని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందారు. మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉండడాన్ని చూసి స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు.

తల్లిదండ్రులకు తోడుగా వచ్చి..

వంకర శ్యామలరావు డిగ్రీ చదువుతూ తల్లిదండ్రులకు ఇటుకల తయారీలో సహాయంగా ఉండేవాడు. తన సేహ్నితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు సన్నద్ధమయ్యే సమయంలో ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు, తోటి మిత్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. శ్యామలరావు తల్లిదండ్రులు వంకర వీరబద్రుడు, రమణమ్మ, అన్నయ్య రమేష్‌లు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.

పెద్ద దిక్కును కోల్పోయారు..

ఆ కుటుంబానికి పొట్నూరు ప్రసాద్ పెద్ద దిక్కు. తండ్రి చనిపోయిన తర్వాత కుటుంబ బాధ్యతలు మోస్తున్నాడు. కూలికోసం వంకర వీరభద్రుడు వద్ద ఇటుకల తయారీలో కొన్నాళ్లుగా పనిచేస్తున్నాడు. ప్రసాద్‌కు రెండేళ్ల కిందట వివాహమైంది. భార్య నాగమణి, కూతురు బంగారు లక్ష్మి, తల్లి అప్పలరాజు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మృతితో భార్య, తల్లి విలపించిన తీరు అక్కడివారిని కంటతడి పెట్టించింది. ప్రసాద్ మృతితో ఆ కుటుంబం అనాథగా మారింది. మృతదేహాలను పోస్టుమార్టం కోసం చీపురుపల్లి సీహెచ్‌సీకి తరలించారు. ఎస్సై సంభాన రవి కేసు నమోదు చేశారు.

ఉద్యోగుల సమస్యలపై చర్చించాలి

- ఏపీ ఎన్జీఓ సంఘ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యక్షుడు డీవీ రమణ

విజయనగరం గంటస్తంభం:

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎన్జీఓ సంఘ జిల్లా అధ్యక్షుడు ప్రభూజీ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగనున్నందున, అక్కడ చర్చించాల్సిన అంశాలపై జిల్లా శాఖ పలు తీర్మానాలు చేసింది. ఈ సందర్భంగా ప్రభూజీ మాట్లాడుతూ, 18 నెలల పీఆర్‌సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించడంతో పాటు హెల్త్‌కార్డులను త్వరగా అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలన్నారు. అనంతరం జిల్లా సహాధ్యక్షుడిగా కొత్తవలస యూనిట్ నుంచి జె.మురళి, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీగా విజయనగరానికి చెందిన ఎం.చక్రధరరావు, ఉపాధ్యక్షుడిగా భోగాపురానికి చెందిన కె.వర్మరాజు, జాయింట్ సెక్రటరీగా విజయనగరానికి చెందిన కె.కృష్ణ మోహన్‌ను నియమించారు.

సాక్షి
విజయనగరం | సోమవారం | జనవరి | 1 | 2018
Portal Updates:
www.sakshieducation.com
➔ PhD Course 2017-18 at Dr. NTRUHS
➔ Current Affairs - 2017 EM Video Lectures Available
➔ AP & TS Tenth Class, Intermediate Study Material Available
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ



ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసస్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అక్సైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యదరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

తమాషా చేస్తున్నారా?

విజయనగరం గంటస్తంభం:

'చెప్పింది వినండి.. ఎక్కువగా మాట్లా డొద్దు... ప్రజాప్రతినిధులంటే ఏమనుకుంటు న్నారు? వేషాలేస్తున్నారా?.. డబ్బులిస్తేనే పనిచే స్తారా.. మీ కథ తెలుస్తా... ఏం తమాషాగా ఉందా?.. ఇదీ జెడ్పీ సర్వసభ్య సమావేశం సాక్షి గా అధికారులపై అధికార పార్టీ నేతల మాటల తూటాలు. ఎంతో కష్టపడి చదివి... గౌరవ ప్రద మైన ఉద్యోగంలో ఉన్నా.. నువ్వు? ఏమిరా వంటి పదాలతో అధికార పార్టీ నేతలు నోరుపా రేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'అధి కారం' ముందు అధికారులకు మౌనమే సమా ధానంగా మారింది.

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి అధ్యక్షతన ఆదివా రం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్ ఈ సమావేశంలో పాల్గొ న్నారు. సమావేశం ప్రారంభం కాగానే జిల్లా పరిషత్ అధికారులు 2017–18 సవరణ బడ్జె ట్‌ను, 2018–19 అంచనా బడ్జెట్‌ను సమావేశం ముందించారు. బడ్జెట్‌కు అంతా ఆమోదం తెలిపిన తర్వాత ఎజెండా అంశాలపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా గత సమావే శంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు గురించి వివరించాలని బొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ. నాయుడు అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 10శాతం బిల్లులు చెల్లిస్తా మని గత సమావేశంలో చెప్పారని, ఎంతవరకు చెల్లించారని ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన విజయనగరం డివిజన్ పంచాయతీరాజ్ ఈఈ వై.వి.శాస్త్రి రూ.4 కోట్లు చెల్లించాల్సి ఉందని, 50 శాతం బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. మూడు నెలల్లో చేస్తామని చెప్పిన అధికారులు ఇంతవరకు చేయకపోవడం ఏమిటని కె.ఎ. నా యుడు ప్రశ్నించారు. అక్కడతో ఆగకుండా వివ రణ ఇచ్చేందుకు అవకాశం లేకుండా మాట్లా డారు. ఎస్ఈ సుబ్రహ్మణ్యం చెప్పేందుకు ప్రయత్నించగా రిటైర్ అయిన తర్వాత ఎందు కొచ్చారని విధుల్లో ఉండగానే అవమానించారు. తర్వాత సమాధానం చెప్పేందుకు ప్రయ త్నించిన పార్వతీపురం ఈఈ వి.ఎస్.ఎన్.మూ ర్తి చెప్పింది వినండి సార్ అన్నందుకు ఇష్టాను సారం నోరుపారేసుకున్నారు. నువ్వు ఏమను కుంటున్నావ్...వేషాలేస్తున్నావా? బయటకు రా నీకథ తేల్చుతానంటూ ఆగ్రహంతో ఊగిపో యారు. ఇంజినీరింగ్ అధికారులు సక్రమంగా పని చేయడం లేదని, వీరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, నిబంధనలు తెలుసుకుని మాట్లాడాలని ఘాటుగా హెచ్చరించారు. అన్ని మాటలన్నా పక్కనున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్ యాదవ్ స్పందించకపోవడంతో అధికారులు ఏమీ అనుకుండా మౌనంగా ఉండిపోయారు. చివరికి మంత్రి ఈ నెల 13వ తేదీ నాటికి బిల్లు లు అప్‌లోడ్ చేయాలని, 20వ తేదీ దాటితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పడంతో చర్చ ముగిసింది.



అధికారపార్టీ నేతల తిట్ల పురాణంతో దీర్ఘాలోచనలో పడిన వేదికపై పెద్దలు



అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



అధికారిపై మండిపడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి

విభిన్న ప్రతిభావంతులశాఖ ఏడీపై...

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ ఏడీ జీవన్‌బాబుపై కూడా మండిపడ్డారు. గరివి డిలో సమావేశం పెట్టి తనకు, ఇతర ప్రజాప్ర తినిధులకు చెప్పకపోవడంపై జెడ్పీ ఉపాధ్య క్షుడు బలగం కృష్ణమూర్తి ఫైర్ అయ్యారు. ప్రజాప్రతినిధులను పిలవకుండా ఎలా పెట్టావ ని ప్రశ్నించారు. బొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ గజపతినగరానికి సంబంధించిన వృద్ధుల పరికరాలు పంపిణీకి సంబంధించిన సమావేశం విజయనగరంలో పెట్టారని, కనీసం ఎమ్మెల్యేకు సమాచారం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఏడీపై తమాషా చేస్తున్నారా? అంటూ పరుష పదజాలంతో మట్లాడారు. ఇదే అంశంపై స్పందించిన ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ఏడీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ప్రజాసమస్యలు ప్రస్తావన లేదు

సమావేశంలో పలు ప్రజాసమస్యలు ప్రస్తావ నకు వస్తాయని అంతా భావించారు. ఎజెండా లో కూడా 54 అంశాలు పెట్టారు. ఒక్క అంశంపై కూడా చర్చించలేదు. చర్చించిన రెండు అంశాల్లో ఒకటి ప్రజాప్రతినిధులు చేసే పనులకు సంబంధించిన బిల్లులు కాగా రెండోది అధికారులు వారికి మర్యాద ఇవ్వడం లేదన్నది. జిల్లాలో తాగునీరు, సాగునీరు, పరిశ్రమలు, రుణా, రోడ్లు... ఇలా ఎన్నింటికి సంబంధించిన సమస్యలు ఉన్నా వాటి ఊసే లేకపోవడం గమ నార్హం.

రాతపూరకంగా ఫిర్యాదు చేయండి

ప్రోటోకాల్ ఉల్లంఘనలపై కలెక్టర్ స్పందించా రు. ఎక్కడైనా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే రాత పూరకంగా ఇస్తే విచారణ చేసి శాఖాపర మైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏడీ అంగీకరిస్తే ఇంకా ఫిర్యాదులు ఎందుకని సభ్యు లు అడగడం, గతంలో ఇచ్చిన ఫిర్యాదులకు చర్యలు లేవని విజయనగరం జెడ్పీటీసీ సభ్యుడు అనడంతో కలెక్టర్‌కు ఆగ్రహం తెప్పించింది. విజయనగరం ఉత్సవాలకు సంబంధించి గత సమావేశంలో వివరణ ఇచ్చా మని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదన్నారు. ఎవరైనా రాతపూరకంగా ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటానని, సమావేశాల్లో చెబితే కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.

జన్మభూమి కమిటీలతో చేసుకుంటారా?

అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదన్న అంశంపై చర్చలో భాగంగా సాలూరు జెడ్పీటీసీ సభ్యురాలు రెడ్డి పద్మావతి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పథకాలన్నీ జన్మభూమి కమిటీలతో చేసుకుంటున్నారని, కార్యక్రమాలు కూడా అధికారులు జన్మభూమి కమిటీలతో చేసు కుంటున్నారా? ఏమిటా అని ప్రశ్నించారు.

బడ్జెట్‌కు ఆమోదం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో 2017–18 సవరణ బడ్జెట్‌ను, 2018–19 అంచనా బడ్జె ట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సంద ర్భంగా బడ్జెట్ వివరాలను వెల్లడించారు. 2017 –18 సవరణ బడ్జెట్‌కు సంబంధించి ఆదాయం రూ.4,17,89,500గా చూపించారు. కేటాయిం పులు రూ.4,17,89,500గా చూపించారు. 2018–19 అంచనా బడ్జెట్‌కు సంబంధించి ఆదాయం రూ.4,49,28,500 చూపించగా అంతే మొత్తం కేటాయింపులు కింద చూపించా రు. అదేవిధంగా 2017–18 సవరణ బడ్జెట్‌లో అంచనా రాబడి రూ.298,18,11,270 చూపగా ఖర్చు రూ.275,34,45,811 చూపించారు. వచ్చే ఏడాది అంచనా బడ్జెట్‌కు సంబంధించి అంచ నా రాబడి రూ.375,47,82,159, అంచనా ఖర్చులు రూ.355,46,18,654గా చూపించారు.

అవినీతి సంగతి చెప్పండి: కోలగట్ల

సమావేశంలో అధికారపార్టీ జెడ్పీటీసీ సభ్యుడు తుంపల్లి రమణ ఇంజినీరింగుశాఖలో అవినీతి పెరిగిపోయిందని, డబ్బులు కోసమే పనులు చేయడం లేదని అనడంపై ఎమ్మెల్సీ కోలగట్ల వీర భద్రస్వామి ఘాటుగా స్పందించా రు. సభ్యుడు అవినీతి జరుగు తుందని అన్నా వేదికపై ఉన్న మంత్రి స్పందిం చలేదని, అంటే అవినీతి జరిగిందని తాము భావిస్తున్నామన్నారు. బిల్లులపై చర్చ ఎక్కువసేపు జరుగుతుండడంతో అవినీతి జరుగుతుందని ఎలాగూ అంటున్నారని, ఈఈ అడగలేకపోతున్నారని, కమీషన్ ఇచ్చి చేసుకోవాలని చురకంటించారు.



సమస్యలు చెబుతున్న ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి

మంత్రి వచ్చిన టైమ్‌కు మీటింగ్ పెట్టాల్సింది..

సమావేశం ఉదయం 10.30 గంటలకని చెప్పి 11 గంటలు దాటినా పెట్టలేదని, మంత్రి ఈ సమాయనికి వస్తారంటే అప్పుడే పెట్టాలి ్సందని సాలూరు ఎమ్మెల్యే పీడక రాజన్నదొర ఎద్దేవా చేశారు. బడ్జెట్ కాపీ మూడు రోజుల ముందు పంపితే చదువుకుని సూచన లు చేసేవారమన్నారు. మంత్రి ముందే వచ్చారని, కోరం లేక సమావేశం ఆలస్యమైందని జెడ్పీ చైర్‌పర్సన్ వివరణ ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యేలు పతివాడ నారాయణస్వామి, మీసాల గీత, బొబ్బిలి చిరంజీవులు, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు చెబుతున్న సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర

'హైరిస్క్'..!

- ఆందోళనకరంగా నాలుగువేల మంది గర్భిణుల ఆరోగ్యం
- 762 మందిలో రక్తహీనత
- ప్రసవ సమయంలో ఇబ్బందులు



ఈ ఫొటోలో కనిపిస్తున్న గర్భిణి పేరు కొండబోని సంతోషి. ఈమెది కొత్తవలస మండలం కొత్తూరు గ్రామం. ప్రసవానికి కొద్ది రోజుల ముందు ఘోషాస్పత్రిలో చేరింది. ప్రసవ సమయంలో ఆమెకు వైద్యులు వైద్య పరీక్షలు చేయించగా హెచ్‌బీ 8 గ్రాములు ఉన్నట్టు నిర్ధా రణ అయ్యింది. అత్యవసరంగా రక్తం ఎక్కించి ప్రాణాపాయం నుంచి గట్టెక్కించారు.

విజయనగరం ఫోర్ట్: ఈ సమస్య ఈమె ఒక్కరిదే కాదు. జిల్లాలో వేలాది మంది గర్భిణులు ఎదుర్కొంటున్న సమ స్య. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో ప్రసవ సమయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక్కో సమయంలో మృత్యువాత పడుతున్నారు. ఆహార అలవాట్లలో మార్పు లో, ఆరోగ్యంపై అలసత్వమో తెలియదు కాని గర్భిణుల్లో హైరిస్క్ పెరుగుతోంది. గిరిజన గ్రామాల గర్భిణుల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. పేదరికంతో పౌష్టికాహారం తీసు కోలేకపోవడం కారణంగా తెలుస్తోంది. ప్రభుత్వం అందజే సే పథకాలు, ఆహారం గిరిజనుల చెంతకు చేరడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

హైరిస్క్ అంటే..

బీపీ, సుగర్, రక్తహీనత, థైరాయిడ్, బరువు ఎక్కువగా ఉన్న వారిని, ఫిట్స్, హెచ్ఐవీ ఉన్న గర్భిణులను హైరిస్క్‌గా పరిగణిస్తారు.

4,080 మందికి హైరిస్క్..

జిల్లాలో ప్రస్తుతం 28 వేల మంది గర్భిణులు ఉండగా, అందులో 4080 మందికి హైరిస్క్ ఉన్నట్టు గుర్తించారు. ఇందులో రక్తహీనతతో బాధపడుతున్న వారు 762 మంది ఉన్నారు. 3,318 మంది ఇతర వ్యాధులతో సతమతమవు తున్నారు. హైరిస్క్ గర్భిణుల కోసం ఘోషా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డును కేటాయించి వైద్యసేవలందిస్తున్నారు. అయితే, కొన్ని సమయంలో కేజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారంటూ రోగుల బంధువు లు ఆవేదన చెందుతున్నారు.



ఘోషా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన హైరిస్క్ వార్డు

ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలి...

బీపీ, సుగర్, ఫిట్స్, అధిక బరువు ఉన్నవారు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుని సలహా మేరకు మందులు వాడాలి. వ్యాధులను అదుపులో ఉంచుకుంటే ప్రసవం సులభం అవుతుంది. లేదంటే ప్రసవం కష్టతరం అవుతుంది. రక్తం తక్కువగా ఉన్న వారు ముందుగుండా రక్తం పెరగడానికి వ్యాక్సిన్లు, మాత్రలు వాడాలి. బీపీ ఉన్న వారు క్రమం తప్ప కుండా బీపీ మందులు వాడాలి. – బి.వి.రవిచంద్ర, గైనికాలజిస్టు

దృష్టి సారించాం...

హైరిస్క్‌పై ప్రత్యేక దృష్టిసారించాం. హైరిస్క్ గర్భిణులకు ప్రసవం అయ్యే వరకు పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. ఆశావర్కర్, ఏఎన్ఎం, హెల్త్ సూపర్‌వైజర్‌లు నిరంతరం హైరిస్క్ గర్భిణులను పర్యవే క్షిస్తారు. – డాక్టర్ సి.పద్మజ, డీఎంహెచ్‌వో

వెలమ బీసీ కమిటీ ఎంపిక

- వ్యవస్థాపక అధ్యక్షునిగా కొరుపోలు సత్యారావు

విజయనగరం అర్బన్: వెలమ సంక్షేమ సంఘం బీసీ జిల్లా కమిటీ ఆవిర్భవించింది. రాష్ట్ర బీసీ వెలమ సంఘం నాయకులు గొట్టాపు చిన్నం నాయుడు అధ్యక్షతన స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 200 మంది బీసీ వెలమ కులస్తులు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొరుపోలు సత్యారావు (గంట్యాడ మండలం), ప్రధాన కార్యదర్శిగా మెజాపు శ్రీహరినాయుడు (మ క్కువ మండలం), కోశాధికారిగా తెంటు అశోక్‌బాబు (బాడంగి మండలం) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎస్.నాయుడు, డాక్టర్ బొత్స ప్రసాద్, శీర సత్యనారాయణ, గునుపూరు రామారావు, డి.వెంకటరావు, కె.వరదేశీనాయుడు, బంకపల్లి శివప్రసాద్, కొట్నాన శ్రీనివాసరావుతో పాటు మొత్తం 50 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సంఘ సీనియర్ నాయకులు మార్పిన అప్పల నారాయణ, వర్రి మధుసూదనరావు, ఎన్నికల పరిశీలకులుగా శీర స్వామినాయుడు, గుల్లిపల్లి రామ్మోహనరావు వ్యవహరించారు. అనంతరం ఆవిర్భావ కార్యవర్గం ప్రమాణ స్వీకరణ చేసి బాధ్యత లను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ వెలమల సమస్యల పరిష్కా రానికి, సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తామని కార్యవర్గం తీర్మా నించింది. రానున్న రోజుల్లో మండల, పట్టణ కమిటీలను ఏర్పా టుచేసి బీసీ వెలమలను చైతన్యపరచి ఒక తాటిపైకి తీసుకొస్తా మని ప్రకటించారు.

కొత్త లక్ష్యాలతో ముందుకుసాగుతాం..

● కలెక్టర్ వివేక్‌యాదవ్


కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలతో ముందుకు సాగుతామని, ఈ దిశగా అధికార యంత్రాంగం పని చేస్తోందని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. కొత్త ఏడాదిలో పాలనపరంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను ఆదివారం ఆయన సాక్షికి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2017లో ఓడీఎఫ్‌లో మంచి ప్రగతి సాధించామన్నారు. గిరిజన యూనివర్శిటీ, పతంజలి, ఎంఎస్ఎంఈ, భోగాపురం విమానాశ్రయం, బైపాస్ రోడ్డు భూసేకరణలో స్పష్టత తెచ్చామని చెప్పారు. రెవెన్యూ పరంగా రైతులు ఇబ్బందులు తొలిగించామని, పాలనలో పారదర్శకత పెంచామని తెలిపారు. ఈ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి ఓడీఎఫ్ పూర్తవుతున్నందున ఓడీఎఫ్ ప్లస్‌కు ప్రాధాన్యం ఇస్తామన్నారు. మహా సంకల్పం, న్యూఇండియా పథకాల ద్వారా పురోగతి సాధిస్తామని చెప్పారు. ఆరోగ్యం, మహిళా,శిశు సంక్షేమం, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంపై దృష్టి పెడతామని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గించడంతో పాటు పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే తోటపల్లి పిల్ల కాలువలు, గజపతినగరం బ్రాంచి కాలువ పనులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే ఏడాదిలో 400 కిలోమీటర్ల సీసీ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే కొఠియా గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

జాతీయ స్థాయి క్యారెమ్స్ పోటీలకు గాయత్రి విద్యార్థులు

● ముంబైలో సబ్ జూనియర్స్ చాంపియన్ షిప్ పోటీలు


జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్న జిల్లా క్రీడాకారులు

విజయనగరం మున్సిపాలిటీ: జాతీయ స్థాయి క్యారెమ్స్ పోటీలకు విజయనగరం పట్టణంలోని తోటపాలెం గాయత్రి విద్యా సంస్థలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల సబ్ జూనియర్స్ బాల, బాలికల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వై.హరిత, జి.రమ్యమౌనికలు రాష్ట్ర జట్టులో స్థానం పొందారు. వీరిద్దరూ ఈ నెల రెండో తేదీ నుంచి ముంబైలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్యారెమ్స్ అసోసియేషన్ చైర్మన్ అల్లు నరేంద్ర, అధ్యక్షుడు అవనాపు విజయ్ తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు బాగా రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు, గాయిత్రీ విద్యా సంస్థల అధినేత అల్లు ఆదినారాయణ, కోచ్ అమర్ నాథ్, పీఈటీ రాజు అభినందించారు.

వెల్లివిరిసిన ఉత్సాహం..

● కాలచక్రంలో కలిసిన మరో ఏడాది
● నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన జిల్లా ప్రజలు


కేరింతలు కొడుతున్న చిన్నారులు

విజయనగరం టౌన్: కాలచక్రంలో మరో ఏడాది కలిసిపోయింది. కష్ట,సుఖాలు అందించిన 2017 సంవత్సరానికి ప్రజలందరూ గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ మేరకు ఆదివారం రాత్రి 12 గంటల వరకు యువత సందడి చేస్తూ గడిపారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నమన్న ఉత్సాహం వారిలో వెల్లివిరిసింది. రాబోయే ఏడాది మరింత ఆనందంగా, ఉత్సాహంగా సాగాలని పలువురు ఆకాంక్షించారు. చిన్నారులు, యువత కొత్త దుస్తులు ధరించి సందడి చేశారు. సరిగ్గా 12 గంటలు పూర్తికాగానే ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

కిటకిటలాడిన మార్కెట్

కొత్త ఏడాది వేడుకలకు పట్టణం ముస్తాబైంది. వివిధ హోటళ్లలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. బోకేలు, పూల కొనుగోలుతో మార్కెట్‌లన్నీ కిటకిటలాడాయి. మహిళలు ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

అమ్ముడుపోతున్న క్యాలెండర్లు, డైరీలు

జనవరి ఒకటో తేదీన క్యాలెండర్లు, డైరీలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో చాలా మంది వ్యాపారులు టెంట్లు వేసి మరీ క్యాలెండర్లు, డైరీలు విక్రయించారు. బోకేలు, నూతన సంవత్సర వేడుకల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

సందడే సందడి..



న్యూ ఇయర్ నృత్య హోరు...

నూతన సంవత్సర వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు పట్టణంలోని పలు హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. – సాక్షి, ఫొటోగ్రాఫర్, విజయనగరం

సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..

విజయనగరం గంటస్తంభం:

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే జిల్లా ప్రజలకు రాష్ట్ర గనులశాఖా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు జిల్లా పరిషత్ సమావేశ అనంతరం జెడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం మంత్రి రంగారావు విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తేవడంతో సత్ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. 2018లో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

అభివృద్ధిపథంలో పయనించాలి

విజయనగరం మున్సిపాలిటీ: నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆనందకర జీవితాలతో వెలుగొందాలని, జిల్లా అభివృద్ధిపథంలో పయనించాలని శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆత్మగౌరవం కాపాడుకోవాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు


బొంతలకోటి సీడీని ఆవిష్కరిస్తున్న విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు

గజపతినగరం రూరల్: ఆరుబయట మలవిసర్జనను విడనాడి ఆత్మగౌరవం కాపాడుకోవాలని ఏపీ విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ కవి, రచయిత, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు బొంతలకోటి శంకరరావు 'బహిరంగ మలవిసర్జన వద్దు... మరుగుదొడ్డి ముద్దు' అనే అంశంపై రూపొందించిన పాటల సీడీని విశాఖలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నపాటి అశ్రద్ధ వల్ల జీవితాలు పాడవుతాయని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలను మరింత చైతన్యపరచడానికి ఈ సీడీ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం బొంతలకోటిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత మాట్లాడుతూ, స్వచ్ఛభారత్, ఓడీఎఫ్ ప్రాధాన్యత, పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై పాటల సీడీ రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ గాదె శ్రీనివాసులనాయుడు, పర్యావరణవేత్తలు, విద్యాధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బొంతలకోటికి సన్మానం చేయడం పట్ల బీఎస్సార్ మూర్తి, కృష్ణారావు, వీఎస్ఎన్ మూర్తి, నరేంద్ర హర్షం వ్యక్తం చేశారు.



ప్రజా సంకల్ప యాత్ర

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె